AKSHARA TODAY

అక్షర టుడే

TOWARDS... TRUTH, TRUST, TREND

WWW.AKSHARATODAYNEWS.COM

31-10-2026 (Saturday)

MAIN EDITION

మద్యం మత్తులో దారుణం.. సొంత ఇంటికే నిప్పు



అక్షరటుడే, ఢిల్లీ : ఢిల్లీలోని జహంగీర్‌పురి ప్రాంతంలో షాకింగ్ సంఘటన చోటుచేసుకుంది. మద్యానికి బానిసైన ఒక వ్యక్తి తన సొంత ఇంటికే నిప్పు పెట్టాడు. జహంగీర్‌పురి ప్రాంతానికి చెందిన భరత్ (30) మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో ఉన్న భరత్ ఇంటికి నిప్పు పెట్టాడు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. మంటలు ఆర్పుతుండగా సిలిండర్ పేలడంతో ఫైర్‌మెన్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. భరత్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎల్‌కేజీ పాపపై 8 ఏళ్ల బాలుడి దాడి..



అక్షరటుడే, నేషనల్ డెస్క్: హర్యానాలోని పంచకులలో తీవ్ర దిగ్భ్రాంతి కలిగించే ఘటన వెలుగుచూసింది. క్లాస్‌రూమ్‌లో ఎవరూ లేని సమయాన్ని చూసి ఓ 8 ఏళ్ల బాలుడు ఎల్‌కేజీ పాపపై అత్యంత కిరాతకంగా దాడి చేసి, ప్రాణాపాయ స్థితికి నెట్టాడు. పంచకుల సెక్టార్ 20లోని సంస్కృతి మోడల్ స్కూల్‌లో జరిగిన ఈ దారుణ ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అందరూ షాక్‌కు గురవుతున్నారు. పాప తలను టేబుల్‌కు కొట్టడమే కాకుండా, కింద పడేసి తీవ్రంగా తంతూ

నగలతో పరారు అయిన ర్యాపిడో డ్రైవర్



అక్షరటుడే, హైదరాబాద్ : జూబ్లీహిల్స్‌లో ర్యాపిడో డెలివరీ బాయ్ బంగారు నగలతో పరారు అయ్యాడు. ఓ వ్యక్తి బంజారాహిల్స్ నుంచి నాగోలులో బంధువుల ఇంటికి నగలు పార్శిల్ పంపాడు. పార్శిల్ తీసుకున్న ర్యాపిడో రైడర్ వాటిని నాగోల్‌లో అందించలేదు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఆప్ అభ్యర్థుల జాబితా విడుదల



అక్షరటుడే, పంజాబ్ : పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు ఆమ్ ఆద్మీ పార్టీ తొలి జాబితా విడుదల చేసింది. తొలి విడతలో 40 మంది అభ్యర్థులను ప్రకటించింది. ధురి అసెంబ్లీ స్థానం నుంచి సీఎం భగవంత్ మాన్ పోటీ చేయనున్నారు. మిగతా స్థానాలకు త్వరలో అభ్యర్థులను పార్టీ ప్రకటించనుంది.

బంగాళాఖాతంలో అల్పపీడనం



అక్షరటుడే, ఏపీ: బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది రేపు సాయంత్రానికి తుపాన్‌గా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అల్పపీడనం ప్రస్తుతం ఏపీ తీరం వైపు దూసుకొస్తోంది. దీని ప్రభావంతో సోమ, మంగళవారాల్లో ఆంధ్రలోని పలు జిల్లాల్లో భారీ వర్షా లు కురిసే అవకాశం ఉంది.



దాబాలో అపరిశుభ్రత.. నోటీసులు జారీ

అక్షరటుడే, హైదరాబాద్ : నగరంలోని గుడి మల్కాపూర్‌లోని శ్రీ బాలాజీ ఫ్యామిలీ దాబాపై టీజీ సేఫ్ అధికారులు దాడి చేశారు. దాబాలో అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేస్తున్నట్లు గుర్తించారు. లైసెన్సింగ్ ఉల్లంఘనలకు సంబంధించి షోకాజ్ నోటీసు జారీ చేయాలని సిఫార్సు చేశారు.



యలహంక ప్రాపర్టీ నాదే : వైఎస్ షర్మిల

అక్షరటుడే, ఏపీ : ఆంధ్ర రాజకీయాల్లో కొంతకాలంగా హాట్ టాపిక్‌గా మారిన యలహంక ప్యాలెస్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యా ఖ్యలు చేశారు. ఆ ప్రాపర్టీ తనదేనని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. జగన్ ముఖ్యమం త్రి కాకముందు యలహంక ప్యాలెస్ ఉమ్మడి ఆస్తిగా ఉందని షర్మిల అన్నారు. ఆయన సీఎం అయ్యాక ఆస్తుల పంప కాల్లో భాగంగా 100 శాతం తనకు, తన పిల్లల భాగానికి వచ్చిందన్నారు. తన బిడ్డల హక్కు, తన తండ్రి వైఎస్ఆర్ తిరిగిన ఇల్లు కావడంతో తన కుమార్తె అంజిలి వివాహం అక్కడ చేయాలని అనుకున్నట్లు చెప్పారు.



అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘోర సంఘటన చోటుచేసుకుంది. పాఠశాల ప్రాంగణంలోకి అక్రమంగా చొరబడిన ఓ వ్యక్తి, పదో తరగతి చదువుతున్న విద్యార్థినిపై విచక్షణా రహితంగా దాడికి తెగబడ్డాడు. చెట్లు కోసే యంత్రంతో ఆమెపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడ్డ బాలిక ప్రాణాపాయ స్థితిలో ఉంది. ఈ ఘటనతో తరగతి గదిలోని విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు.

- అక్షరటుడే, హైదరాబాద్ ప్రతినిధి

బడిలో సైకో వీరంగం

■పదో తరగతి విద్యార్థినిపై దాడి ■రంపంతో దాడి చేసిన నిందితుడు ■ఘటనపై ప్రభుత్వం సీరియస్ ■నిందితుడి కోసం పోలీసుల గాలింపు

రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓ బాలిక పదో తరగతి చదువుతోంది. అయితే ఓ వ్యక్తి సడన్‌గా తరగతి గదిలోకి ఎలక్ట్రిక్ రంపంతో (చెట్లు కోసే యంత్రం) ప్రవేశించాడు. వెంటనే ఆమెపై దాడి చేశాడు. ఈ పరిణామంతో విద్యార్థులు షాక్ అయ్యారు. ఈ కిరాతక దాడిలో విద్యార్థిని కుడిచేయి తెగిపోవడంతో పాటు తల, ముఖం, వీపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థినికి కూడా గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రా వంతో స్పృహ కోల్పోయిన బాలికలను ఉపాధ్యా యులు, స్థానికులు వెంటనే అనంతపురం ఆసు పత్రికి తరలించారు. ప్రస్తుతం ఓ బాలిక పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

కేసు నమోదు చేసిన పోలీసులు

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే పాఠ శాలకు చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దాడి చేసిన అనంతరం పరారైన నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు. పాత కక్షల కారణంగానే ఈ దాడికి పాల్పడ్డాడా లేదా సదరు వ్యక్తి మానసిక స్థితి సరిగ్గా లేక ఈ వీరంగం సృష్టించాడా అనే పలు కోణాల్లో పోలీసులు కేసు నమోదు చేసుకుని వేగంగా దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం చంద్రబాబు ఆగ్రహం

రాప్తాడు ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి, ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. బాలికకు మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలన్నారు. మరోవైపు ఈ ఘటనలో పాఠశాల హెచ్ఎం రాజేశ్వరిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. స్కూల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంపై చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.

రియల్ ఎస్టేట్ సంస్థ కోసం 2 వేల ఇళ్లు కూల్చే కుట్ర : హరీశ్‌రావు



అక్షరటుడే, రంగారెడ్డి : హైదరాబాద్ నగరంలోని నార్సింగిలో 100 అడుగుల రోడ్డు మాస్టర్ ప్లాన్ అలైన్‌మెంట్ మార్చడంపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు అలైన్‌మెంట్ మార్చడంతో నష్టపోనున్న బాధితులతో శనివారం ఆయన సమావేశం అయ్యారు. రాధా రియల్టర్స్ బిల్డర్ కోసం 2,000 ఇళ్లు కూల్చివేసి 5,000 మందిని రోడ్డున పడేస్తారా అని ప్రశ్నించారు. 2018లో కేసీఆర్ ఇళ్లకు ఇబ్బంది కలగకుండా రోడ్డు వేయాలని ఉత్త ర్వులు ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఆర్ రియల్ ఎస్టేట్ సంస్థ కోసం తాజాగా రోడ్డు అలైన్‌మెంట్ మారుస్తూ ఉత్తర్వు లు జారీ చేసిందన్నారు. పాత అలైన్‌మెంట్ ప్రకారం రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.

రామంతాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు



అక్షరటుడే, హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని రామంతాపూ ర్‌లో శనివారం హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఓ ఇంటిని అధికారులు కూల్చివేశారు. బాధితుడు మాట్లాడుతూ.. కోర్టు స్టేటస్ కో ఆర్డర్లను లెక్కచేయకుండా కూ ల్చివేతలు చేపడుతున్నారని వాపోయాడు. 1974లో తన తల్లి అక్కడ ప్లాట్ కొనుగోలు చేశారని, 1980లో ఇల్లు కట్టుకున్నామని చెప్పారు. 50 ఏళ్లుగా ప్రాపర్టీ ట్యాక్స్, మున్సిపల్ బిల్లులు అన్నీ కడు తున్నామని తెలిపారు. అయినా కూడా ఎలాంటి నోటీస్ ఇవ్వకుం డా, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని తమ నిర్మాణాన్ని కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు.


కరెంట్ షాక్‌తో విద్యార్థుల మృతి

అక్షరటుడే, రంగారెడ్డి : కరెంట్ షాక్‌తో ఇద్దరు ఇంజి నీరింగ్ విద్యార్థులు మృతి చెందారు. ఈ ఘటన రంగా రెడ్డి జిల్లా మొయినాబాద్‌లో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. మొయినాబాద్ సమీపంలో కేజీ రెడ్డి ఇం జినీరింగ్ కాలేజీ ఉంది. శుక్రవారం కళాశాలలో ఫెస్ట్ నిర్వహించారు. ఈ క్రమంలో దాదాపు 10 మంది వి ద్యార్థులు సాయంత్రం వేళ మద్యం తాగడానికి పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లారు. ఆ సమయంలో పోలీసులు పెట్రోలింగ్ వాహనంతో వచ్చారు. ఆందోళనకు గురైన విద్యార్థులు భయంతో పరుగులు తీశారు. అయితే రాజిరెడ్డి అనే రైతు తన పొలంలోకి అడవి జంతువులు రాకుండా చుట్టూ కరెంట్ తీగలు పెట్టాడు. విద్యార్థులు ఆ వైర్‌ను గమనించకుండా పరుగులు తీయగా.. షాక్ కొట్టి ఇద్దరు చనిపోయారు.



పోలాండ్‌లో పెద్ద ఎత్తున నిరసనలు

అక్షరటుడే, నేషనల్ డెస్క్ : పోలాండ్‌లో భారీ ఎత్తున నిరసనలు చెలరేగుతున్నాయి. ఆ దేశ రాజ్యాంగ ట్రిబ్యునల్ వెబ్ సైట్‌లో శుక్రవారం సాయంత్రం కనిపించిన ఓ ప్రకటన ఆందోళనకు కారణమైంది. కోర్టు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిని సస్పెండ్ చేసినట్లు అందులో పేర్కొన్నారు. పోలాండ్ అధ్యక్షుడు కరోల్ నవ్‌రోకీ విదేశీ పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ ప్రకటన వెలువడింది. అంతేగాకుండా రాజ్యాంగ ట్రిబ్యునల్‌ను స్వాధీనం చేసుకోవాలని ప్రధాని పోలీసులను ఆదే శించారు. దీంతో ప్రజలు నిరసన తెలుపుతున్నారు. ట్రిబ్యునల్ భవనం వద్దకు చేరుకొని ఆందోళన చేశారు.



రైతు సమస్యలపై బీఆర్ఎస్ పోరుబాట



అక్షరటుడే, హైదరాబాద్ : ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు తాండవం చేస్తోంది. రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో అన్నదాతల సమస్యలపై బీఆర్ఎస్ పో రుబాటకు సిద్ధం అయింది. అన్నదాతల కష్టాలపై రైతు గర్జన పేరిట కేటీఆర్ సభలు నిర్వహించనున్నారు. నవంబర్ 1 ఆదిలాబాద్, 11న నిర్మల్, 19న నిజామాబాద్ జిల్లాల్లో రైతు గర్జన సభల్లో ఆయన పాల్గొంటారని నాయకులు తెలిపారు. నవంబర్ 29న కరీంనగర్‌లో దీక్షా దివస్ సభకు హాజరు అవుతారు. సాగు, తాగునీటి సమ స్యలపై ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీయనున్నారు.

డిప్యూటీ జైలు సూపరింటెండెంట్‌పై వేటు



అక్షరటుడే, తమిళనాడు : తమిళనాడులోని తేని జిల్లాలో గల జైలు నుంచి ఇటీవల ఖైదీలు పారిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సీఎం విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్టోబర్ 26న ఖైదీలు తప్పించుకున్న ఘటనకు దారి తీసిన భద్రతా లోపాల విషయంలో, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు తెక్కంపట్టి సబ్‌జైలు ఇన్‌చార్జి డిప్యూటీ జైలు సూపరింటెండెంట్ ఎన్. రామలింగంను సస్పెండ్ చేశారు. మిగతా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

బైక్‌ను ఢీకొన్న కారు

అక్షరటుడే, వరంగల్ : వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్‌పై వెళ్తున్న తండ్రీకుమారులను వేగంగా వచ్చిన కారు ఢీకొంది. గుగులోతు సురేష్, ఆయన కుమారుడు అభిరామ్ బైక్‌పై బయటకు వచ్చారు. వర్ధన్నపేటలో జాతీయ రహదారిపై రోడ్డుకు అవతలి వైపు వెళ్తుండ గా వేగంగా వచ్చిన కారు వారి బైక్‌ను ఢీకొంది. దీంతో బైక్‌తో సహా వారు కొంత దూరంలో ఎగిరిపడ్డారు. గా యపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన సురేష్‌కు ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆసుప త్రికి తరలించారు.

